Editor : Gaddam Nagaraju Goud

జాతీయ దినపత్రిక

# తరంగాలు

ప్రతి అక్షరం.... సామాన్యుడి హస్తం......

తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.


సంప్రదించండి...

94949 23460

హైదరాబాద్ సంపుటి :2, సంచిక :341 ఆదివారం 01జూన్, 2025 పేజీలు :8 వెల రూ :5

## 50 ఎకరాలకు తగ్గకుండా

# గోశాలలు ఉండాలి



రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు

ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా స్వేచ్ఛగా తిరగాలి

పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలి

అత్యాధునిక సౌకర్యాలతో గోశాలల ఏర్పాటు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే 31, తరంగాలు:** కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని,రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు ఆదేశించారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు

2

## డీసీపీ జనార్ధన్ సేవలు

# స్ఫూర్తిదాయకం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ ప్రతినిధి, మే 31,తరంగాలు :** క్రైమ్స్ డీసీపీ జనార్ధన్ నేటి తరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.శుక్రవారం రోజున డీసీపీ గా పదవీ విరమణ చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీ బి.జనార్ధన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ ఎస్.ఐ పోలీస్ శాఖలో చేరి డీసీపీ హోదాలో పదవీవిరమణ చేసి, ఎన్నో విభాగాల్లో పనిచేసి క్లిష్టమైన కేసులను పరిష్కరించిన డీసీపీ జనార్దన్ ను నేటి తరం పోలీసులు ఆదర్శంగా తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

## పోలీసు శాఖలో పని చేసే అవకాశం

# కలగడం గర్వకారణం

పదవీవిరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్






**నల్గొండ ఆర్సి, మే 31,తరంగాలు:** జిల్లా పోలీస్ శాఖలో పనిచేయుటకు అవకాశం కలిగి ప్రజలకు సేవ చేయడం ఎంతో గర్వకారణం అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.జిల్లా పోలీస్ శాఖలో దాదాపు 40 సంవత్సరాల కాలం పాటు విధులు నిర్వర్తిస్తూ శనివారం పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్.ఐ ఎం.డి ఖాసీం, ఏ.ఎస్.ఐ లు కె.నరసింహా రెడ్డి, పి.శేఖర్ లను జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి

2

## చివరకు సెల్‌ఫోన్ లైట్ వెలుతురులో

# చికిత్స చేయాల్సిన దుస్థితి

మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు





**హైదరాబాద్, మే 31,తరంగాలు:** రాష్ట్రంలో కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. కరెంట్ కోతలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు కరెంట్ కోతలు, మరోవైపు ఆసుపత్రిలో ఉన్న జనరేటర్ పని చేయదు.. చివరకు సెల్ ఫోన్ లైట్ వెలుతురులో చికిత్స చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు.300కు పైగా పేషెంట్లు వచ్చే జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిస్థితి ఇలా ఉంటే, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇతర ఆసుపత్రుల పరిస్థితి ఎలా ఉన్నట్లు అని ప్రశ్నించారు. ఏడాదిన్నరగా పాలన పడకేసింది. పేదలకు వైద్యం అందకుండా పోతున్నది. సీఎం రేవంత్ రెడ్డి గారూ.. గాలిలో మేడలు కట్టడం మానేసి, కనీస సౌకర్యాలు కల్పించండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

తొర్రూరు పట్టణ ప్రజలకు శుభవార్త!
హెచ్ ఆర్‌జెఆర్ ఫ్యామిలీ ఛారిటబుల్ ట్రస్ట్- అజరా హాస్పిటల్ ఆధ్వర్యంలో స్పెషాలిటీ వైద్యశిబిరం

HRJR FAMILY CHARITABLE TRUST
ajara HOSPITALS Health for Generations

తొర్రూరులో
ఉచిత వైద్యశిబిరం!
జూన్ 01, ఆదివారం
స్థలం: జడ్పీ హైస్కూల్
ఉదయం: 9 నుంచి 2 వరకు

వ్యాధి లక్షణాలు!
దీర్ఘకాలంగా జ్వరం
తలనొప్పి, వొళ్ళు నొప్పులు
నడుస్తుంటే అలసట ఆయాసం
మూత్రంలో రక్తం రావడం
మూత్రం సన్నగా రావడం
కాళ్ళు-చేతులు- ముఖం వాపు
తలనొప్పి - తల తిరగడం
నడకలో ఇబ్బంది-
జ్ఞాపకశక్తి లేకపోవడం
ఛాతి నొప్పి- భుజం, మెడ దవడ వైపు నొప్పి పాకడం
ఊపిరి అందకపోవడం
ఎముకలు, కీళ్ళ నొప్పి, వాపు
కీళ్లు బిగుసుకుపోవడం
కండరాల బలహీనత
వెన్నునొప్పి లేదా మెడనొప్పి
షుగర్, బిపి జబ్బులతో
అన్నీ రకాల వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తారు.



వైద్యశిబిరం ప్రారంభకులు!
శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డిగారు
పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే
వైద్యశిబిరం గౌరవ అతిథి
శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిగారు
ఫౌండర్ అండ్ ఛైర్మన్
హెచ్‌ఆర్‌జెఆర్ ఫ్యామిలీ ఛారిటబుల్ ట్రస్ట్

అవసరమైన వారికి ఉచితంగా ఇసిజి-షుగర్-బిపి పరీక్షలు నిర్వహిస్తారు. కొన్ని మందులు ఉచితంగా ఇస్తారు!


హనుమాండ్ల రాజేందర్ రెడ్డి -ఝాన్సీ రెడ్డి ఫ్యామిలీ ఛారిటబుల్ ట్రస్ట్ అజరా స్పెషాలిటీ హాస్పిటల్ వారు సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లచే ఉచితంగా అందిస్తున్న వైద్య సేవల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి!

CONTACT MOBILE NUMBERS: 80969 82081, 9391009739

## అతిలోక సుందరి థాయిలాండ్ భామ

# సుచాతా




**హైదరాబాద్, మే 31,తరంగాలు:** ప్రపంచం యావత్తు ఎంతో ఉత్కంఠభరితంగా ఎదురు చూసిన 72వ మిస్ వరల్డ్ 2025 పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ ప్రపంచ సుందరి కిరీటాన్ని కైవసం చేసుకుంది. మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా చేతుల మీదుగా 72వ ప్రపంచ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ శ్రీకి కిరీటాన్ని సుచాతా చువాంగ్‌కు ధరించారు. ఈ వేదికపై మిస్ వరల్డ్ సిఈఓ జూలియా మోర్లీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ పోటీల్లో 1వ రన్నర్ అప్‌గా ఇథియోపియా, 2వ రన్నర్ అప్ మిస్ పోలాండ్, 3వ రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు. మిస్ వరల్డ్ గా ఎంపికైన సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ అందజేస్తారు. సుచాత థాయ్‌లాండ్‌లోని పుకెట్లో జన్మించారు. మొత్తం 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. శనివారం నగరంలోని హైటెక్స్ వేదికగా సుందరీమణుల ర్యాంప్

2

# ఖబర్దార్ రఘునందన్ రావు

**రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక అర్హత నీకెక్కడిది**

**హద్దు మీరి మాట్లాడితే చూస్తూ ఊరుకోం**

**టిపిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి, మే 31,తరంగాలు** : నవతరానికి నాంది పలుకుతూ దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తున్న ప్రియతమ నేత కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక అర్హత నీకెక్కడిదని రఘునందన్ రావు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని టిపిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి రఘునందన్ ది కాదని గుర్తు చేశారు.కాంగ్రెస్ ఆవిర్భావం నాటికి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ని విమర్శించేవారు పుట్టలేదని ఆయన స్పష్టం చేశారు. బిజెపి పుట్టి 45 ఏళ్లు అయిందని కాంగ్రెస్ పార్టీ ది వందేళ్ళ చరిత్ర అన్న విషయాన్ని ఆయన తెలుసుకోవాలన్నారు. రఘునందన్ రావు హద్దులు దాటి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.భారత్ నుంచి కాశ్మీర్ విడిపోకుండా నెహ్రూ కాపాడారని బిజెపికి ఎవరు దిక్కు లేక పటేల్ ను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బిజెపికి ఎజెండా లేదని సముద్రం లాంటి కాంగ్రెస్ లోని ఒక బిందె నీళ్లతో జీవిస్తున్నారని ఎద్దేవా చేశారు. రఘునందన్ రావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని మరోసారి రాహుల్ గాంధీ పై నోరు జారితే చూస్తూ ఊరుకోమని వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.

## సమిష్టి కృషితో తంబాకూ లేని సమాజం సాధ్యం

**ప్రపంచ తంబాకూ నిరోధక దినోత్సవం**

**ఆటో డ్రైవర్స్ , స్లమ్ ఏరియా వాసులకు**

**అవగాహన కల్పించిన డాక్టర్ అనితా రెడ్డి**



**హన్మకొండ ప్రతినిధి, మే 31,తరంగాలు** :తంబాకూ వాడకాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ఆరోగ్య నిపుణులు, ఉపాధ్యాయులు మరియు ప్రతి పౌరుడు కలిసికట్టుగా పనిచేయాలని,సమిష్టి కృషితో తంబాకూ లేని సమాజం సాధ్యమని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ తంబాకూ నిరోధక దినోత్సవం సందర్భంగాఆటో డ్రైవర్స్ , స్లమ్ ఏరియా వాసులకు అవగాహన డాక్టర్ అనితా రెడ్డి కల్పించారు.ఈ సందర్భంగా అనురాగ్ సొసైటీ, చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ తంబాకూ వాడకాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన పెంచడం, అలాగే పిల్లలను తంబాకూ పరిశ్రమల ప్రభావం నుండి రక్షించడం మన సమాజానికి అత్యంత అవసరం అన్నారు.తంబాకూ వాడకం వల్ల ప్రతి ఏడాదీ కోట్లాది మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు.కాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని ఇది పూర్తిగా నివారించలేని రోగాలకు, మరణాలకు ప్రధాన కారణం," అని తెలియజేశారు.ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే కాదు, ఒక సామాజిక బాధ్యత కూడా అని,తంబాకూ వాడకం వాడేవాళ్లకే కాకుండా వారి కుటుంబాలకు కూడా హానికరం అని అన్నారు. అందరూ కలసి "తంబాకూ లేని సమాజం కోసం ప్రతిజ్ఞభూనాల్సిన అవసరం ఉందని అన్నారు.మన పిల్లలు పరిశుభ్రమైన వాయువును పీల్చి, ఆరోగ్యకరమైన అలవాట్లతో ఎదిగి, దీర్ఘకాల జీవితం గడపాలన్న సంకల్పంతో ప్రతి ఒక్కరూ బాధ్యత గా తీసుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.

## మృతుల చిత్రపటాలకు మాజీ ఎమ్మెల్యే ఆరూరి నివాళి





**వరంగల్ ప్రతినిధి, మే 31,తరంగాలు** :ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల చిత్రపటాలకు వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ నివాళులర్పించారు.వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన చింతాకుల తిరుపతిరెడ్డి తల్లి చింతాకుల లక్ష్మి ఇటీవల మృతి చెందింది.అదేవిధంగా హసన్ పర్తి మండలం బైరన్ పల్లి గ్రామానికి చెందిన వీరమల్ల ప్రమోద్ తల్లి వీరమల్ల అరుణ ఇటీవల మృతి చెందగా శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ వారి నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మతోన్మాదులతోనే...... దేశానికి ప్రమాదకరం

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**




**వరంగల్ ప్రతినిధి, మే 31,తరంగాలు:** మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరం అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.శనివారం వరంగల్ నగరంలోని తమ్మెర భవన్ శివనగర్ లో గన్నారపు రమేష్ అధ్యక్షతన సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం,నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని అన్నారు. ప్రధాని మోడీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించిన బిజెపి యుద్ధోన్మాదానికి కూడా తెరలేపిందని, మతోన్మాదులు, యుద్ధోన్మాదులతో దేశానికి ప్రమాదకరం అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం, భూస్వామ్యం, ఫాసిజం రాజ్యమేలుతున్నాయని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని, దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో విప్లవ కారులను ఎన్ కౌంటర్ ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమ జీవుల పార్టీ సిపిఐ అన్నారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు.

## భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం,గ్రామసభల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు**

**వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలి,**

**జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




**మహబూబాబాద్,మే 31, (తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై గ్రామ రెవెన్యూ సభలు, దరఖాస్తుల స్వీకరణ, నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలనీ,ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు చేయాలని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,అన్నారు.శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్ కృష్ణవేణి,లతో కలిసి జిల్లాలోని తహసిల్దారులతో రెవెన్యూ గ్రామసభల నిర్వహణ, రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు, వన మహోత్సవం లక్ష్యాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు, ప్రజలకు న్యాయమైన, వేగమైన, సేవలు అందించాలని, ఉద్దేశంతో ప్రభుత్వం జూన్ 3 తేదీ నుండి 20వ తేదీ వరకు రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, భూ సమస్యలు పరిష్కారానికి రైతులు తమ దరఖాస్తులను ఇవ్వాలని కోరారు,అందుకు రెవెన్యూ యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని , ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఉద్యోగులను నియమించి దరఖాస్తు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు,దరఖాస్తు ఫారాలను ముందుగానే కేంద్రాలలో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, హాజరు కానున్నట్లు తెలిపారు,ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా అమలు చేయాలని, వేడుకలకు వచ్చే అతిథులు, ప్రజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక ప్రసంగం సిద్ధం చేయాలని సూచించారు,ప్రాంగణంలో శానిటేషన్, సౌండ్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాలు షామియానాలు, చైర్స్, త్రాగునీరు, స్నాక్స్, డెకరేషన్స్, తదితర అంశాలు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలు విజయవంతం చేయాలని తెలిపారు,జిల్లాలో వన మహోత్సవం నిర్వహణకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని, జిల్లాకు కేటాయించిన లక్ష్యం 50. లక్షల 13 వేల, 500 కాగా అన్ని విభాగాల వారు ఈ లక్ష్యాలను వారికి కేటాయించిన ప్రకారం పక్కాగా పూర్తి చేయాలని తద్వారా జిల్లాను హరితవనంగా మార్చుటకు అందరూ కృషి చేయాలని సూచించారు,ఈ సమావేశాలలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈఓ రవీందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం








**పాలేరు ఆర్సీ,31 మే(తరంగాలు):** తెలంగాణ రాష్ట్రంలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం జీళ్ళచెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు శనివారం భక్తులు పోటెత్తారు.. పాఠశాలలకు సెలవు ఉండటంతో పాటు వ్యవసాయ పనులు పూర్తిగా అయిపోయిన నేపథ్యంలో మూడు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో దేవాలయంకు వచ్చారు. శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు. తమ మొక్కులు తీర్చుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి రావడంతో దేవాలయం ప్రాంగణం మొత్తం భక్తజనంతో నిండిపోయింది. ఆలయ ఆవరణం కిటకిటలాడింది. ఎండాకాలం కావడంతో దేవదాయ శాఖ, పాలక మండలి ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. తాగునీటి సౌకర్యంతో పాటు ప్రసారాలను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## పాఠశాలల పునఃప్రారంభానికి ముందే
# ఉపాధ్యాయుల సర్దుబాటు అనైతికం

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికే ప్రభుత్వం కృషి చేయాలి
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే బడిబాట కంటే ముందే సర్దుబాటు ఏంటి.....?
ప్రయత్నం చేయకుండానే పాఠశాలల మూసివేతలా...?
ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కావాలి కానీ ఏదో కారణంతో మూసివేయడం కాదు.
ప్రభుత్వం ఈ సర్దుబాటు నిర్ణయాన్ని వెంటనే పునః పరిశీలించాలి
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, మే.31, (తరంగాలు):** పాఠశాలల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయం సరికాదని,ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ఉపాధ్యాయ సర్దుబాటు నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా సురేందర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, బడుగు బలహీన వర్గాల పిల్లల అభ్యున్నతే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఒకవైపు ప్రకటిస్తూనే మరోవైపు ఆయా వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి ఉపాధ్యాయులను మరొక పాఠశాలలో సర్దుబాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఇటీవలే ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చి, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని,బడిబాటలో అత్యధిక సంఖ్యలో అడ్మిషన్లు చేయాలని సూచించిన ప్రభుత్వం, కనీసం ఉపాధ్యాయులకు ఆ ప్రయత్నం చేసే అవకాశం ఇవ్వకుండానే ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయం ప్రకటించడం అనైతికమని విమర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం జూన్ 6వ తేదీ నుండి బడిబాట కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఉపాధ్యాయ లోకం కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అత్యధికంగా చేర్పించాలనే కసితో ఉన్నారని, ఇప్పటికే పలుమార్లు గ్రామాల్లో బడిబాట ర్యాలీలు తీయడం, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం కూడా జరిగిందని వివరించారు. ఎలాగైనా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే సంకల్పం, పట్టుదలతో ఉపాధ్యాయులు ఉన్నారని, చేస్తారని కూడా ధీమా వ్యక్తం చేశారు.విద్యార్థులను పాఠశాలలో చేర్పించే అసలు బడి బాట కార్యక్రమం ముందే ఉండగా, కనీసం ఉపాధ్యాయులను బడిబాట కార్యక్రమ ప్రయత్నం చేయనివ్వకుండానే కొన్ని పాఠశాలలను మూసివేస్తామనడం, ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తామనడం ప్రభుత్వ దమననీతికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. కనీస ప్రయత్నం చేయించకుండానే పాఠశాలలను ఎలా మూసివేస్తారని, ఏ ప్రాతిపదికన ఉపాధ్యాయ సర్దుబాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కావాలి కానీ పాఠశాలలను ఏదో ఒక కారణంతో మూసివేయడం కారాదు అని సూచించారు.ఒకవేళ బడిబాట కార్యక్రమ అనంతరం కూడా అడ్మిషన్లలో ఎలాంటి పురోగతి లేనట్లయితే అప్పుడు ప్రభుత్వం తదనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అంతే కాదు చాలా పాఠశాలల్లో త్రాగు నీటి సౌకర్యం లేదని, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి త్రాగునీటి సౌకర్యం కల్పించేలాగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ప్రభుత్వ పాఠశాలలకు పునర్ వైభవం తీసుకొచ్చేలాగా ప్రభుత్వం పనిచేయాలని ఈ సందర్భంగా సురేందర్ డిమాండ్ చేశారు.

# ముగిసిన మహిళా మత్స్యకారుల శిక్షణా తరగతులు





**పాలేరు ఆర్సీ 31మే(తరంగాలు):** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కార మహిళలకు జరుగుతున్న విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప మరియు రొయ్యల పచ్చడి తయారీ విధానము " అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల,సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్ మరియు ఖమ్మం జిల్లాల (06 జిల్లాలు) నుంచి 30 మంది మత్స్య కార మహిళలు హాజరైనారు. శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ టి. నీరజ అసోసియేట్ డీన్, కాలేజ్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ, నర్సాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ.... ఈ చేపల విలువ ఆధారిత ఉత్పత్తులకు ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా డిమాండ్ ఉందని , తెలంగాణ మత్స్యకార మహిళలందరూ ఇక్కడ నేర్చుకున్న ప్రతి ఒక్క అంశాన్ని ఆచరణలో పెట్టి ఈ రంగంలో వ్యాపార మహిళలుగా ముందుకు సాగాలని కోరారు.అదేవిధంగా చేపలు మరియు రొయ్యల పచ్చళ్ళ తయారీలో ఉపయోగించే వివిధ రకాల ముడి పదార్థాలను గురించి వివరిస్తూ క్షేత్రస్థాయిలో మత్స్యకార మహిళల చేత నెల్లూరు చేపల పులుసు మరియు చేపల ఫ్రై మొదలగు విలువ ఆధారిత ఉత్పత్తులను వారి స్వహస్తాలతో తయారు చేయించి చూపారు.డాక్టర్ ఎం. శ్యాంప్రసాద్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, ఖమ్మం జిల్లా మాట్లాడుతూ.... ఈ బ్యాచ్ తో కలిపి దాదాపుగా 4000 మంది మత్స్యకారులు మరియు మత్స్యకార మహిళలకు మా మత్స్య పరిశోధన స్థానంలో వివిధ అంశాలపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరిగింది. మీరందరూ ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాన్ని మీతో పాటు మీ బంధువులకు, మీ శ్రేయోభిలాషులకు మరియు మీ చుట్టుపక్కల వారికి ఈ చేపలు మరియు రొయ్యల యొక్క విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి తెలియపరచి వాళ్లను కూడా ఇలాంటి రంగంలో ముందుకు వచ్చేలా సహాయపడాలని కోరారు. ఇలాంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి మీరు కూడా మీ భవిష్యత్తులో ముందుకెళ్లాలని తెలియజేశారు.బి. రవీందర్, మత్స్య శాస్త్రవేత్త మత్స్య పరిశోధన స్థానం పాలేరులో గల చేపల విత్తన ఉత్పత్తి కేంద్రం, సమీకృత కోళ్ళ - చేపల పెంపకం, బయోఫ్లాక్ టెక్నాలజీ, వరి మరియు చేపల పెంపకం, ఆక్వా ఫోనిక్స్ మరియు రంగు చేపల ఉత్పత్తి గురించి తెలంగాణ మత్స్యకార మహిళలకు క్షేత్రస్థాయిలో క్లుప్తంగా వివరించారు.చివరిగా ప్రశంస పత్రాలను తెలంగాణ మత్స్యకార మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సిగ నాగరాజు, టి. భార్గవి మరియు కే. అరుణ్ (యంగ్ ప్రొఫెషనల్స్ మొదలగువారు పాల్గొన్నారు.

## పొలిటికల్ సైన్స్ విభాగంలో
# తాళ్లపెల్లి నరేష్ గౌడ్‌కు డాక్టరేట్



**జఫర్గడ్ ప్రతినిధి,మే 31, ( తరంగాలు):** కాకతీయ విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్ విభాగ పరిశోధకుడు తాళ్లపెల్లి నరేష్ గౌడ్ కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. స్టేట్ అండ్ రూరల్ డెవలప్మెంట్ - ఏ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం పై విభాగ ఆచార్య ప్రొఫెసర్ పోరిక సమ్మాలాల్ పర్యవేక్షణలో పూర్తి చేసారు. షాపల్లి గ్రామం, జఫర్ గడ్ మండలం, జనగామ జిల్లాకు చెందిన డాక్టర్ తాళ్లపెల్లి నరేష్ గౌడ్ పరిశోధక విద్యార్థుల అధ్యక్షునిగా తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ పురం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు పలు జాతీయ అంతర్జాతీయ పరిశోధనా పత్రాలు సమర్పించడం జరిగింది. తల్లిదండ్రులు తాళ్ల పెల్లి సుశీల స్వామి నిరుపేద కల్లు గీసే కుటుంబంలో జన్మించిన నరేష్ ఆర్థికంగా ఎన్నో సమస్యలను అధిగమించి వ్యవసాయ కూలీగా పని చేస్తూ చదువుకున్నారు తన చెల్లెలు హేమలత సహకారంతో పై చదువులు చదువుకున్నారు అదేవిధంగా గతంలో రూరల్ డెవలప్మెంట్ ఇష్యూస్ అండ్ చాలెంజెస్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే పుస్తకాన్ని ప్రచురించారు నేషనల్ ఓబీసీ ఫెలోషిప్ కు ఎంపికయ్యారు.

# రేషన్ డీలర్లతో తహసిల్దార్ సమావేశం




**నల్లబెల్లి/ మే 31/ తరంగాలు** :వరంగల్ జిల్లా నల్లబెల్లి లో తహసీల్దార్ కార్యాలయం నందు రేషన్ షాపు డీలర్ల తో సమావేశం అయిన తహసిల్దార్ ముప్పు కృష్ణ ప్రభుత్వం మూడు నెలల సన్న బియ్యాన్ని రేషన్ కార్డు దారులకు ఒకే దఫా గా ఇవ్వనున్నందున, ప్రతి కార్డు దారునికి ( 6 %ఇ%3) 18/- కిలోల చొప్పున తప్పక పంపిణీ చేయాలని రేషన్ డీల్లర్లకు తెలుపుతూ ఎవరైనా తక్కువ గా పంపిణీ చేసినట్లైతే అట్టి డీలర్ పై చర్యలు తీసుకుంటానని తహసిల్దార్ తెలిపారు. ప్రతి రేషన్ కార్డు దారుడు తప్పక మూడు నెలల సన్నబియ్యాని, ఈ నెలలోనే రేషన్ షాపు డీలర్ దగ్గర తీసుకో వలసినదిగా రేషన్ కార్డు దారులను కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.


# కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

విత్తన వ్యాపారులతో సమావేశంలో ఎస్సై నాగరాజు



**పాలేరు ఆర్సీ, 31 మే (తరంగాలు):** నిషేధిత కంపెనీల విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కూసుమంచి ఎస్సై నాగరాజు అన్నారు. శనివారం కూసుమంచి రైతువేదికలో ఏవో రామడుగు వాణి అధ్యక్షతన విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్సై హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలు, విక్రయిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని అన్నారు. బిల్లులపై తప్పకుండా రైతు సంతకం తీసుకోవాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి బిల్లులు, విత్తనాల కాళీ ప్యాకెట్లు పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలన్నారు. గ్రామాలలో ఎక్కడైనా బీటీ 3, హెచ్ టీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయిస్తున్నట్లుగానీ సమాచారం అందితే వెంటనే వ్యవసాయశాఖ, పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఏవో వాణి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసి అధికారులకు వ్యాపారులు సహకరించాలని కోరారు.

## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు
# అందచేసిన మురళీ నాయక్



**మహబూబాబాద్,మే.31,(తరంగాలు):** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్,నెల్లికుదురు,ఇనుగుర్తి, కేసముద్రం %a%గూడూరు మండలాల 194 లబ్ధిదారులకు సుమారు 1.కోటి 95 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్ని ఆటంకాలు ఉన్న ప్రజలకు సంక్షేమాలు అందించడమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## బొడ్రాయి పండుగకు రాధాకృష్ణచారిటబుల్ ట్రస్ట్ ద్వారా
# రూ.25 వేలు ఆర్థిక సాయం





**కల్వకుర్తి.మే31.తరంగాలు ప్రతినిధి:**మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 10,000, మాజీ సర్పంచ్ తులసిరామ్ 5000, ఉపసర్పంచ్ పాండు 5000 కడ్తాల మండలం ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోర్లకొండ తండాలో బొడ్రాయి పండగకు బీఆర్ఎస్ శ్రేణులు 45,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ 25,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 10000 రూపాయల ఆర్థిక సాయం అందించారు, కాగా మైసిగండి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ 5000 రూపాయలు అందించగా, ఉపసర్పంచ్ పాండు 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య డైరెక్టర్ వెంకటయ్య లయక్ అలీ జంగయ్య మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్ మహేష్ యాదవ్ రాజు నాయక్ శ్రీను చందర్ దేవ్ గోపాల్ దేవేందర్ సంతోష్ దేవజా పాండు రెడ్డి శ్రీకాంత్ బాసు కాలే భాస్కర్ మహేందర్ సూర్య ప్రకాష్ మహేందర్ తండ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కడ్తాల్ నియోజకవర్గంలోని అన్మాస్పల్లి,ఎక్వాయి పల్లి
# మాజీ సర్పంచులకు ప్రశంసా పత్రాలు

**పనితీరును గుర్తించిన అధికారులకు కృతజ్ఞతలు -లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి**




**కడ్తాల్ మే 31 తరంగాలు ప్రతినిధి** దేశ వ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్ మన్ యోజన) పథకం ప్రవేశ పెట్టిందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి అన్నారు. ఆదివాసీలకు మౌలికవసతుల ఏర్పాటులో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూపొందించిన ప్రణాళికలో భాగంగా 2019 – 2024 గ్రామపంచాయతీ పాలకవర్గ సమయంలో సర్పంచులు అందించిన సేవలకు గాను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో పలువురు మాజీ సర్పంచులకు ప్రశంసా పత్రాలు అందించినట్లు తెలిపారు. శనివారం కడ్తాల్ మండల కేంద్రం విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీరు కార్యాలయం ఆవరణలోకడ్తాల్,అన్మాస్పల్లి,ఎక్వాయి పల్లి సర్పంచులకు సూపరిండెంట్ ఇంజనీర్, రాజేంద్రనగర్ శ్రీరామ్ మోహన్ చేతుల మీదుగా ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్ మన్ యోజన) పథకం ద్వారా అందించిన సేవలకు ప్రశంసా పత్రాలు అందించినట్లు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి తెలిపారు. ఈ పథకంద్వారావిద్యుత్,సురక్షిత త్రాగునీరు,విద్య మరియు జీవనోపాధి పథకాలు ఆదివాసీలకు చేరువయ్యేలా కృషి చేసినందుకు గాను ప్రశంసాపత్రాలుఅందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశంసాపత్రం అందించిన అధికారులకు, ప్రోత్సహించిన గ్రామ ప్రజలకు మరియు పాలకవర్గం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. అన్మాస్పల్లి మాజి సర్పంచ్ శంకర్, ఏడిఈ– ఆమనగల్ బాలకృష్ణ, ఏడిఈ– మామిడిపల్లి శంకర్, ఏఈ– కడ్తాల్ నరేందర్ పటేల్,మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య,నాయకులుఅశోక్ ముదిరాజ్,కృష్ణయ్య,యాదయ్య గౌడ్,గండికోట శేఖర్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి**

**గణపురం ఎస్ఐ అశోక్, వ్యవసాయ అధికారి ఐలయ్య**





**గణపురం, మే 31 తరంగాలు:** రైతులకు నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ మండల వ్యవసాయ అధికారి ఐలయ్య లు హెచ్చరించారు. శనివారం గణపురం మండల కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్, విత్తన విక్రయ దుకాణాల్లో పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. దుకాణాల్లో పత్తి విత్తనాల నిల్వలు, విత్తన కంపెనీలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. లూజ్, అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే కేసు లు నమోదు చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు రైతులకు తప్పనిసరిగా కొనుగోలు రసీదు ఇవ్వాలని సూచించారు.బీజీ 3 విత్తనాలు, లూజ్ పత్తి విత్తనాలు విక్రయించొద్దని ఎవ్వరైనా అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను
# వైభవంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్,మే 31,తరంగాలు:** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించిన సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొనిరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా, అట్టహాసంగా నిర్వహించేందుకు అన్నిశాఖల సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖుషి మహల్ లో ఏర్పాటు చేయనున్న జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రానున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.వేదిక ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు,వివిధ శాఖల సంక్షేమ అభివృద్ధి స్టాల్స్ , మరియు శకటాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అట్టి ఏర్పాట్లు రేపటి వరకు పూర్తి చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి , వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి హౌసింగ్ పీడీ గణపతి డిఆర్డిఓ కౌసల్య దేవి , వరంగల్ మరియు ఖిలా వరంగల్ తాసిల్దార్లు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మన ఊరుప్రభుత్వ బడిని మనమే కాపాడుకుందాం



**కల్వకుర్తి. మే 31.తరంగాలు ప్రతినిధి:** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యని పెంచుకొని మన ఊరి బడిని మనమేకాపాడుకుందాం అనే నినాదంతో గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద గ్రామ పెద్దలు,యువకులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను పెంచకపోతే ఇక్కడున్నటువంటి ఉపాధ్యాయులను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడంతో పాటు పాఠశాలను కూడా వేరే పాఠశాలకు బదిలీ చేస్తారని గ్రామంలోని తల్లిదండ్రులు వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి.మీ ఊరి పాఠశాల మీరే కాపాడుకోవాలి అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలను ఉపాధ్యాయ బృందం అభ్యర్థించడం జరిగింది.గ్రామ పెద్దల నుంచి పాఠశాల అభివృద్ధి కొరకు సలహాలుసూచనలుతీసుకోవడంతోపాటు,ఉపాధ్యాయులుగా తమ నుండి ఇంకా మెరుగైన విద్యని నాణ్యమైన విద్యని బోధిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు ఉపాధ్యాయులు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, గ్రామ కార్యదర్శి గుత్తి కృష్ణ ,గ్రామ పెద్దలు లక్ష్మయ్య , పోలే శ్రీశైలం, రొడ్డ ప్రభాకర్,అశోక్, కాంపల్లి రాములు, నాని ఉపాధ్యాయులు రామేశ్వరయ్య,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం నూతన కార్యదర్శిగా ఏలూరి ఆనందరావు

**పాలేరుఆర్సీ.31మే(తరంగాలు)**

తిరుమలాయపాలెం సహకార సంఘం కార్యదర్శి మందపాటి శ్రీనివాస్ రెడ్డి .బదిలీపై ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం మర్లపాడు సహకార సంఘం కార్యదర్శిగా బదిలీ కాగా అదే శాఖలో సీనియర్ కార్యదర్శిగా పనిచేస్తున్న ఏలూరి ఆనందరావు. తిరుమలాయపాలెం సహకార సంఘం కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. తిరుమలయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ ఆయనను ఘనంగా శాలవాతో సత్కరించారు. సుమారు ఐదు సంవత్సరాలపాటు తిరుమలాయపాలెం సొసైటీ కార్యదర్శిగా పనిచేసిన మందపాటి శ్రీనివాసరెడ్డిని శాలవాతో సత్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న తిరుమలాయ పాలెం సహకార సంఘం సొసైటీని కార్యదర్శి మందపాటి శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన అన్నారు. నా పదవి బాధ్యతలు చేపట్టేటప్పటికీ కేవలం 45 లక్షల నికర లాభంతో ఉన్న తిరుమలాయ పాలెం సహకార సంఘాన్ని సుమారు కోటి యాభై ఆరు లక్షల నికర లాభం చూపించారని ఆయన తెలిపారు

తిరుమలాయపాలెం సహకార సంఘం పరపతి ఆధ్వర్యంలో ఎరువుల గోడం ఆఫీస్ ను 65 లక్షల వ్యయంతో నిర్మించారని, రెండు ప్రోలు సహకార



సంఘం ఎరువుల గోడం షాపింగ్ కాంప్లెక్స్ ను సుమారు 45 లక్షల వ్యయంతో నిర్మించి. జల్లేపల్లి సహకార సంఘం గోడం శిథిలావస్థకు చేరడంతో దాన్ని మరమ్మతులు చేయించారని ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం సహకార సంఘం అభివృద్ధికి ఎంతో ఎంతగానో కృషి చేశారని ఆయన బదిలీపై వెళ్లడం బాధాకరమైన విధి నిర్వహణలో బదిలీలు సహజమే కనుక ఆయన వెళ్లిన వేంసూర్ మర్లపాడు సహకార సంఘాని కూడా అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఆయనను సత్కరించిన వారిలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామ్ రెడ్డి వైస్ చైర్మన్ చామకూరి రాజు, డైరెక్టర్లు కమ్మ కోమటీ నాగేశ్వరావు, ఎడ్లపల్లి నవీన్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ సౌజన్య, సూపర్ వైజర్ భరత్, బీరోలు సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సిబ్బంది ఏలూరి ఆనందరావు, దాసయ్య, బి రమేష్, ఈ. సైదులు, ఆర్ బేబీ, జె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కనీసం మద్దతు ధర ప్రకటించాలి

**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, మే.31,( తరంగాలు):** కేసముద్రం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం అల్పుగొండ సావిత్రి అధ్యక్షత జరిగింది.జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు,మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల కోసం,జీలుగులు గతంలో 1,000 రూపాయలు లోపు ఉండే వాటి ని రెండు వెల వందచిల్లర రెట్టింపు కంటే ఎక్కువ శాతం పెంచారు.ఇది రైతులపై భారం పడుతుంది. వ్యవసాయ అధికారుల దాడుల్లో క్వింటాళ్లకొద్ది నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడుతున్నాయి, వాటిని కొనుగోలు చేసిన రైతులు దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతారు, అప్పులు లేచి పెట్టుబడిపెట్టి పంటలు పండక, కౌలు రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు ఏర్పడతాయని, నకిలీ విత్తనాలను విక్రయించే దళారులను అధినేయంగా శిక్షించాలని, ధాన్యం సేకరించిన రైతులకు కింటాకు 500బోనస్, రైతుల ఖాతాల్లో జమ చేయాలని,



ఇందిరమ్మ రైతు భరోసా అమలు చేయాలని, సకాలంలో పెట్టుబడుల కోసం సాయం అందించాలని అన్నారు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు పంట రుణాలు ఇవ్వాలన్నారు. కౌలు రైతులను గుర్తించి కార్డులు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు పెట్టుబడులకు కూడా సరిపోవని స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని సీటు ప్లస్ అదనంగా 50% మద్దతు ధర చట్టం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న,మోడీ వెంకటేశ్వర్లు, జల్లే జయరాజు,నీరుటి జలంధర్, చందా వెంకన్న, సోమవరపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో........
# యువకుడు మృతి





**శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

**గణపురం మండల కేంద్రంలో విషాదం**

**గణపురం మే 31 తరంగాలు:** గణపురం మండల కేంద్రానికి చెందిన పసునూటి వెంకటేష్ (29) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గత రెండు రోజులుగా ఒంట్లో నలతగా ఉండడంతో శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి చికిత్స నిమిత్తమై వెళ్లాడు. చికిత్స అనంతరం ఆసుపత్రి బయటకు వస్తున్న క్రమంలో వెంకటేష్ కళ్ళు తిరిగి కింద పడిపోవడంతో వెంటనే తిరిగి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వెంకటేష్ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మూడు నెలల క్రితం వెంకటేష్ నానమ్మ కూడ మృతి చెందింది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వెంకటేష్ కూడా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. వెంకటేష్ మృతి విషయం తెలుసుకున్న బంధువులు స్నేహితులు భారీగా తరలివచ్చారు. అంబులెన్స్ లో వెంకటేష్ మృతదేహాన్ని తీసుకువస్తున్న క్రమంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వెంకటేష్ మృతితో మండల కేంద్రంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. పలువురు వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు